**AISSE- MARCH /APRIL 2018**

**X CLASS II LANGUAGE**

**MARKING SCHEME FOR (089) TELUGU TELANGANA**

**Series: TYM** **SET – 4** **Code No:57**

10వ తరగతి ద్వితీయ భాష తెలుగు తెలంగాణ ప్రశ్నపత్రము – మూల్యాంకన కరదీపిక

| | |
|---|---|
| SECTION –A READING COMPREHENSION | 10 MARKS |
| SECTION – B WRITING | 14 MARKS |
| SECTION – C GRAMMAR | 24 MARKS |
| SECTION – D LITERATURE | 32 MARKS |

విద్యార్థులు ప్రశ్నపత్రంలో కుడి పక్కన ఇచ్చిన కోడ్ నంబరును తప్పని సరిగా జవాబు పత్రంలో రాయాలి.

మొత్తం మార్కులు – 80

భాగము – ఎ (Section – A) 10 Marks

1. ఈ క్రింది గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి.

ప్రశ్నలకు జవాబులు **5X2=10**

1. తరగతి గది బయట ఉండి (ఇ) 2మా
2. ఆవేదన,కసి,ఆవేశం (ఆ) 2మా
3. తెలంగాణ రావిశాస్త్రి (ఈ) 2మా
4. శ్రీశ్రీ స్మారక స్వర్ణపతకం (అ) 2మా
5. తెలంగాణ భాష (ఆ) 2మా

**మొత్తం 10మా**

## విభాగము – బి (Section – B) 14 Marks

**2. లేఖారచన** **1X6 =06**

తేది, స్థలం రాసినందుకు ½ మా

విషయము, సంబోధన రాసినందుకు ½ మా

విషయ విస్తరణ, సరళమైన భాష, విరామచిహ్నాలు, వాక్యాలకూర్పు

అంశానికి తగిన భావ ప్రకటన 4మా

రాసిన వారి చిరునామా రాసినందుకు ½ మా

కవరుపై చిరునామా రాసినందుకు ½ మా

**మొత్తం 6మా**

03.04.2018,
గాంధీనగర్.

పారిశుద్ధ్య అధికారి గారికి,
మున్సిపల్ కార్యాలయం,
ఆర్మూర్ మున్సిపాలిటీ,
నిజామాబాద్ జిల్లా.

విషయము: వీధికుక్కల బెడద తగ్గించి,ప్రజలను కాపాడమని కోరుతూ…

ఆర్యా!

నా పేరు రాము, నేను గాంధీనగర్ లో నివసిస్తున్నాను. మా ప్రాంతంలో వీధికుక్కల బెడద చాలా ఎక్కువగా ఉన్నది. వీధికుక్కలు రోడ్లపై నడిచే వారిని కరచి గాయ పరుస్తున్నాయి. వీధికుక్కలసంచారం వల్ల అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కుక్కకాటు వల్ల రేబిస్ అనే భయంకర వ్యాధి బారిన పడి, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.

కాబట్టి మీరు తక్షణమే స్పందించి, మా ప్రాంతంలోని వీధికుక్కలను పట్టి, బ్లూక్రాస్ సంస్థకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇట్లు,
తమ విధేయుడు,
రాము,
గాంధీనగర్,
ఆర్మూరు.

పారిశుద్ధ్య అధికారి గారికి,
మున్సిపల్ కార్యాలయం,
ఆర్మూర్ మున్సిపాలిటీ,
నిజామాబాద్ జిల్లా.

ప్రక్రియారచన..                    <u>దినచర్య</u>

3. దినచర్య                                   **1X4=04**

తేదీ రాసినందుకు ½ మా

సమయం రాసినందుకు ½ మా

విషయ విస్తరణ, సరళమైన భాష, విరామచిహ్నాలు, వాక్యాలకూర్పు

అంశానికి తగిన భావ ప్రకటన 3మా

03.04.2018,

రాత్రి 9.30 గం..

ఈ రోజు నాకు చాలా సంతృప్తిగా ఉంది. నా ప్రాణ స్నేహితుడైన రాజేష్ వాళ్ళు చాలా కష్టాలలో ఉన్నారు. గత ఆగష్టు 26వ తేదీన వచ్చిన అతి భారీ వర్షాల కారణంగా రాజేష్ వాళ్ళ ఇల్లు, వీధి జలమయమై పోయాయి. వారి ఇల్లు కూలిపోయింది. వారం రోజుల పాటు, కనీసం తినడానికి తిండి అయినా లేక, వాళ్ళు ప్రభుత్వ సహాయానికై ఎదురు చూస్తూ, ఆహార పొట్లాలకై కొట్లాడుకునే దుస్థితిలో ఉన్నారు. వారి దీన స్థితిని చూచి చలించి పోయాను. తరువాత పరిస్థితులు కొంత చక్కబడినా ఇంట్లో వాళ్ళకి కామెర్లు, అంటురోగాలతో బాధలు పడ్డారు. రాజేష్ చాలాకాలం బడికి కూడా రాలేదు. రాజేష్ వాళ్ళ కుటుంబానికి నాకు వీలైనంత సహాయం చేయాలని అనుకున్నాను. నా మిత్రునికి నేనే నోట్సులు రాసి పెట్టాను. నా కిడ్డీ బ్యాంకు లోది, నేను విరాళాలుగా సేకరించినది కలిపి సుమారు 20,000 రూపాయలు ఇంటి నిమిత్తం అందించాను. ప్రభుత్వ పథకాల ద్వారా రావల్సిన డబ్బులు కూడా అందడంతో రాజేష్ వాళ్ళు కొత్తఇల్లు కట్టుకున్నారు. ఈ రోజు వాళ్ళ ఇంటి గృహ ప్రవేశం. అందరూ నన్ను నాసహాయాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు. మా అమ్మా నాన్నలు కూడా నన్ను అభినందించారు. అందుకే నాకు ఇవ్వాళ చాలా సంతోషంగా ఉంది.

-అఖిల్.

4. ప్రక్రియా రచన                <u>వార్తానివేదిక</u>                **1X4=04**

ఊరుపేరు,తేదీ రాసినందుకు ½ మా

శీర్షిక రాసినందుకు ½ మా

విషయానికి, వ్యక్తీకరణకు 3మా

(ఇచ్చిన అన్ని ఆధారాలను ఖచ్చితంగా ఉపయోగించాలి.)                మొత్తం 4మా

<u>భారీ అగ్ని ప్రమాదం</u>

జనవరి 4 హైదరాబాదు. ఈ రోజు ఉదయం మంగళం మాల్ లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్రాథమిక విచారణ లో విద్యుత్ తీగల ప్రసారంలో లోపం వల్ల అగ్నిప్రమాదం జరిగిందని తెలిసింది. మంగళం మాల్ లో అకస్మాత్తుగా విద్యుత్ తీగలు అంటుకోవడంతో మాల్ యాజమాన్యం వెంటనే అప్రమత్తమై, అత్యవసర ద్వారాలను తెరిపించింది. ప్రమాద స్థలాన్ని సందర్శించిన కలెక్టరు సుధాకరు గారు సంఘటనను గురించి వివరిస్తూ సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం వారు తక్షణమే స్పందించడంతో ప్రజలకు ఎటువంటి ప్రమాదము జరగలేదని, ప్రజలందరూ క్షేమమని, భద్రతా ప్రమాణాలు పాటించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందనీ చెప్పారు. ప్రజల భద్రతకోసం శ్రమించిన యాజమాన్యాన్ని కలెక్టరు ప్రశంసించారు. అలాగే భద్రతా ప్రమాణాలు పాటించని కట్టడాల నిర్మాణానికి ఆమోదం లభించదని ఈ సందర్భంగా కలెక్టరు గుర్తు చేసారు.

-స్వరూప,

హైదరాబాదు.

<u>భాగము – సి (Section – C) 24 Marks</u>

5. ఛందస్సు **3X1= 03**

1. మ,స,జ,స,త,త,గ (ఆ) 1మా
2. 13వ అక్షరం (ఇ) 1మా
3. శార్దూలం (అ) 1మా

**మొత్తం 3మా**

6. అలంకారాలు **3X1= 03**

1. ఉపమాలంకారం (ఆ) 1మా
2. చెప్పవలసినదాని కన్నా ఎక్కువ చేసి చెప్పుట (ఈ) 1మా
3. గాంధీజీ స్వాతంత్ర్యమును సాధించారు. మహాత్ములు పూనుకుంటే సాధించ లేనిది లేదు. (ఆ) 1మా

**మొత్తం 3మా**

7. సమాసములు 3X1= 03

1. నగరారణ్యము (ఈ) 1మా

2. మచ్చెనుల వంటి కన్నులు గలది (ఆ) 1మా

3. ద్వంద్వ సమాసము (ఆ) 1మా **మొత్తం 3మా**

8. సంధులు **6X1= 06**

1. విచ్చలవిడి (ఈ)1మా

**భాగము సి 8లో 1వ ప్రశ్న సరైన జవాబు అక్షర దోషంతో ముద్రించ బడింది. కాబట్టి ఒక మార్కు ఇవ్వవలెను.**

2. రక్తము+పోటు (ఇ)1మా

3. కట్టనుగు (ఆ)1మా

4. అపుడు సనియె (ఆ)1మా

ఈ ప్రశ్నకు ఇచ్చిన సూత్రము తప్పుగా ఇవ్వబడింది. కనుక ఈ ప్రశ్నకు విద్యార్థులు ఎట్టి జవాబు రాసినా పూర్తి మార్కులు అనగా ఒక(1) మార్కుఇవ్వబడుతుంది.

5. జవ,మనుమ,గొడ్డు (అ)1మా

6. ఆ + మహాసాధ్వి (ఇ)1మా **మొత్తం 6మా**

9. పర్యాయపదాలు **3X1= 03**

1. గృహము,ఇల్లు 1మా

2. రవము,శబ్దము 1మా

3. చంద్రిక,వెన్నెల 1మా

**మొత్తం 3 మా**

10. జాతీయాలు **2X2= 04**

జాతీయాలకు అర్థం రాసినందుకు 1మా

జాతీయాన్ని అర్థవంతంగా ప్రయోగించినందుకు 1మా

1. భగీరథ ప్రయత్నం అత్యంత కష్టమైన పని, కష్టపడి సాధించడం

2. పట్టుగొమ్మ ఆధారమైనది, ప్రధానమైనది

3. పూసగుచ్చినట్లు అత్యంత వివరంగా, విడమరచి, ఏ విషయం వదిలి పెట్టకుండా

4. శ్రీకారం చుట్టు ప్రారంభించు, మొదలు పెట్టు మొత్తం 4మా

11. సామెతలు **2X1= 02**

సామెతలకు అర్థాలను రాయాలి. సందర్భాన్ని వివరించినా పూర్తి మార్కులు ఇవ్వాలి. ఒక్కొక్క దానికి ఒక మార్కు.

1. మాట అర్థవంతంగా, సౌమ్యంగా,మంచిగా ఉంటే అందరూ స్నేహితులౌతారు అనే అర్థం లోవాడతారు.

2. చిన్నతనం నుండీ కలిగిన అలవాటును,అభ్యాసాన్ని బట్టి ప్రవర్తన ఉంటుంది అన్న అర్థంలో వాడతారు.

3. చిన్న ఇబ్బందులను,కష్టాలను తొలగించుకోబోయి పెద్ద ప్రమాదాన్ని ఎదుర్కునే సందర్భం.

4. ఉపయోగం లేని పని, వినిపించుకోని వాడికి ఎంత మంచి చెప్పినా వ్యర్థమే, అనవసరమైన పని. అని అర్థం.

## <u>భాగము – డి (Section – D) 32 Marks</u>

12. గద్యభాగ ప్రశ్నలు **2X3= 06**

జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. మూడు మార్కులవీ మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **<u>కనీసం మూడు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.</u>** సుమారు నూరేసి పదాల్లో జవాబులు రాయాలి.

1. సంపాదకీయాలు పత్రికల్లో ఎందుకు రాస్తారు....
   1. ప్రజల అభిప్రాయాలను వారికే వ్యాఖ్యానించి చూపడానికి, సమస్యలపై స్పందించి, నిర్మాణాత్మకంగా ఆలోచింప జేయడానికి, మార్గ నిర్దేశనం చేయడానికి
   2. తక్షణ సమస్యలపై, తాజా వార్తలు, సంఘటనలపై చేసే పరిశోధన,ఆలోచనల వ్యాఖ్యానమే సంపాదకీయం
   3. సమాజ చైతన్యానికి తోడ్పడుతూ, తక్కువ మాటలతో పాఠకులను ఆలోచింపచేసేటట్లు,ఆకట్టుకునేటట్లు సంపాదకీయాలు ఉండాలి

2. గోలకొండ పట్టణం పాఠ్యభాగ సారాంశం....

1. గోలకొండ పట్టణం మూడు కోటలు, ఏడుమైళ్ళ కైవారంతో ఉంటుంది. దీని నిర్మాణకర్త ఆజంఖాన్ అనే ఇంజనీర్. కుతుబ్షాలు దీన్ని అందంగా నిర్మించారు.
2. పట్టణంలో నగీనాబాగ్, షాహిమహలు, దిల్ కుషా అందమైనవి. మిద్దె తోటలు, అందమైన ఉద్యాన వనాలు ఉండేవి. కటోరా హవుసు నుండి ప్రజలకు మంచినీటి సరఫరా జరిగేది.
3. విదేశీ వర్తకంతో డబ్బు బాగా గడించేవారు. హోను, పెగోడా వంటి నాణెములు చలామణీలో ఉండేవి. ఉప్పు, పొగాకు పై పన్ను వేసేవారు.
4. గోలకొండ రాజులలో ఇబ్రహీం కులీ కుతుబ్ షా మంచి సాహిత్య పోషకుడు. 1589ల నగరంలో మశూచి వచ్చి,తగ్గినందుకు కృతజ్ఞతగా చార్మినార్ కట్టబడింది.
5. 1687లో ఔరంగజేబు ఈ పట్టణాన్ని, కోటను నాశనం చేసాడు.

3. కొత్తబాట పాఠ్యమాధారంగా పల్లెలో వచ్చిన మార్పులు

1. పూర్వం పల్లెల్లో ఉండి, చిన్న,సన్నకారు రైతులను దోపిడీ చేసే భూస్వాములను, నేడు ప్రజలు ఎదిరించి, వారి అధికారాన్ని ప్రశ్నించ గలుగుతున్నారు.
2. కష్టపడి పనిచేసి, సంపాదించిన సొమ్మును తింటూ, బానిసత్వం నుండి విముక్తిని పొందారు.
3. స్త్రీలు ధైర్యంగా బయటకు వచ్చి వారి పనులు వారు చేసుకోగలుగుతున్నారు.
4. అన్యాయాలను అరికట్టి, పేద,ధనిక,కుల మత భేదాలు లేకుండా, అందరూ సమభావంతో, కలిసికట్టుగా స్వేచ్ఛగా సంతోషంగా ఉండగలుగుతున్నారు.

**4. సామల సదాశివ గారు కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారిని గురుస్థానీయులుగా భావించడం**

1. కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారు మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి సంస్థానానికి చెందిన మహా పండితులు. సంస్కృతాంధ్ర భాషలు,కావ్య వ్యాకరణాల్లో మంచి పండితులు.
2. సదాశివ గారు కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారి దగ్గర శిష్యరికం చేయలేదు. కాని వారివద్ద కూర్చుని, తరచుగా జాబులు రాస్తూ అనేక సాహిత్య విషయాలు తెలుసుకున్నారు.
4. అందువల్ల సదాశివ గారు కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారిని గురుస్థానీయులుగా భావించారు.

( జవాబులలో ఇవికాక అదనపు సమాచారం రాసినా, సరిచూచి మార్కులు ఇవ్వాలి)

13. గద్యభాగము సంక్షిప్త ప్రశ్నలు **3X2= 06**

జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. రెండు మార్కులవీ మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **కనీసం రెండు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.** సుమారు అరపై పదాల్లో జవాబులు రాయాలి.

1. సంపాదకీయాల్లోని భాష, శైలి.....
    1. సంపాదకీయాల్లో సృజనాత్మక శైలి ఉంటుంది. సరళంగా, సూటిగా, నిష్కర్షగా, సాధికారికంగా, సులభగ్రాహ్యంగా ఉండాలి.
    2. సంక్లిష్టమైన అంశాలను, ప్రజల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలను విశ్లేషించాలి.
    3. ఆసక్తిని కలిగించే ఎత్తుగడ,వివరణ, ముగింపు ఉండాలి.
2. చెరువుల ప్రాముఖ్యత....
    1. చెరువు నీరు పంటలకు సాగునీటిగా, పశువులకు, ప్రజలకు తాగునీటిగా, జలచరాలకు జీవనాధారంగా ఉంటుంది.
    2. చెరువుల వల్ల భూగర్భ జలాలు ఎండిపోవు. తామర, కలువలతో చెరువులో నిండుగా నీరు ఉంటే గ్రామాలు పచ్చని ప్రకృతితో కళకళ లాడతాయి.

3.ఒక రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ అధ్యక్షతను గూర్చి సామల సదాశివ గారి ఉద్దేశ్యం...

1. వరంగల్లో పెద్ద కాళోజీ గారి వర్ధంతి సభకు ఒక రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ అధ్యక్షతను వహించడం, కాళోజీకి ఆయన మిత్రుడేమో అనుకోవడం.

2. ఉర్దూ, ఇంగ్లీషు జోలికి పోకుండా ఆ రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ వరంగల్లు ప్రాంతీయ తెలుగులో చక్కగా మాట్లాడటం. అందుకే ఆయన అధ్యక్షత అని సదాశివ తెలుసుకోవడం.

4. గోలకొండ పాదుషాలు సాహిత్య పోషకులు అనడానికి ఉదాహరణలు....

1. గోలకొండ పాదుషాలలో ఇబ్రహీం కుతుబ్ షా విజయనగర ఆస్థానంలో పెరగడం వల్ల, తెలుగుభాష పై అభిమానంతో కవిపండితులను పోషించాడు. గంగాధరకవిచే తపతీ సంవరణోపాఖ్యానాన్ని అంకితం తీసుకున్నాడు.

2. ఇతని సేనాని అమీర్ ఖాన్ పొన్నగంటి తెలగనార్యుని అచ్చ తెలుగు కావ్యం యయాతి చరిత్రను అంకితం తీసుకున్నాడు.

3. అబ్దుల్లా పాదుషా విజ్ఞాన శాస్త్రాలను, లలిత కళలను, వాఙ్మయాన్ని వృద్ధి చేయడానికి ప్రయత్నం చేసాడు.

( జవాబులలో ఇవికాక అదనపు సమాచారం రాసినా, సరిచూచి మార్కులు ఇవ్వాలి)

14.ప్రతిపదార్ధములు **1X6=06**

1. తెలగాణమ్ముున.......................సయ్యాటలాడెన్ దివిన్.

1.తెలగాణమ్ముునన్ = తెలంగాణలో
2.గడ్డిపోచయును = గడ్డిపోచకూడా
(అల్పుడు కూడా)
3.కృపాణమ్ముున్ = కత్తిని
4.సంధించెన్ = చేతపట్టింది
( కత్తి పట్టి ఎదిరించాడు)
5.రాజలలాముండు = రాజశ్రేష్ఠుడు
6.అనువాని = అని పేరు పొందిన
నిజాము నవాబు యొక్క
7.పీచము = గర్వము
8.అడచన్ = అణచడానికి
9.యుద్ధమ్ముున్ = యుద్ధాన్ని
10.సాగించెన్ = సాగించింది
11.ఏమి+అగునో = ఏమవుతుందో
(యుద్ధ పరిణామము ఎలా ఉంటుందో)
12.తెల్యంగ రాకన్ = తెలియక పోవడం వల్ల
13.జగము+ఎల్ల = ప్రపంచము అంతా
14.భీతిలి పోయెన్ = భయపడి పోయింది.
15.దివిన్ = ఆకాశమున
16.దిశ+అంచలముల్ = దిక్కుల చివరలన్నీ
17.శక్రధనుః = ఇంద్రధనుస్సు యొక్క
18.పరంపరలతోన్ = ఎడతెగని వరుసలతో
19.సయ్యాటలాడెన్ = కూడి ఆడాయి

2.ఆ కంఠంబుగ నిప్డు ...........................తాపసుల్

1.ఇప్డు = ఇప్పుడు
2.ఆ కంఠంబుగన్= కంఠము దాకా(గొంతు దాకా)
3.మాధుకర = మాధూకర రూపమైన
4.భిక్ష+అన్నంబు = భిక్షాన్నము
5.భక్షింపగాన్ = తినడానికి
6.లేక+ఉన్నన్ = లేక పోయేసరికి
7.కడున్ = మిక్కిలి
8.అంగలు+ఆర్చెదవు = అంగలు వేస్తున్నావు
(గంతులు వేస్తున్నావు)
9.మేలు+ఏ = నీవు చేస్తున్న పని మంచిదేనా?
10.లెస్స = బాగున్నదా?
11.శాంతుండవు+ఏ = నీవు శాంత గుణం
కలవాడవేనా?
12.కటకటా = అక్కట కటా!(అయ్యో!)
13.నీవార ముష్టింపచుల్ = ఏ పూటకు ఆపూట
పిడికెడునివ్వరి
వడ్లు దంచుకుని,
వండుకు తినేవారూ,
14.శాక +ఆహారులు = కాయ గూరలు మాత్రమే
తినేవారూ,
15.కందభోజులు= దుంపలు మాత్రమే తినేవారూ,
16.శిల (ప్రక్రముల్) = కోత కోసిన వరిమళ్ళలో
రాలి పడిన కంకులను
ఏరుకొని వాటితో
బ్రతికే వారూ,
17.ఉంఛ ప్రక్రముల్ = రచ్చ రోళ్ళ వద్ద వడ్లు
దంచేటప్పుడు, చుట్టూ
జారిపడిన బియ్యపు
గింజలను ఏరుకొని
వాటితో జీవనం సాగించే
వాళ్ళూ అయిన
18. తాపసుల్ = తపస్సు చేసుకునే వాళ్ళూ
(మునులు)
19.నీకంటెన్ = నీ కన్న
20.మతి హీనులు+ఏ = బుద్ధి తక్కువ వారా?
(తెలివి తక్కువ వారా?)

( తాత్పర్యములు రాయనక్కర లేదు. అన్వయక్రమము పాటించాలి. సంధి విసంధులు చూడాలి వీటికి 1 మా కేటాయించబడినవి. దాదాపుగా పద్యానికి 18 నుండి 20 పదాలు ఉంటాయి.సుమారు పదానికి ¼ మార్కు చొప్పున 5మార్కులు ప్రతిపదార్థానికి, అన్వయక్రమము, సంధి విసంధులకు 1మా కేటాయించాలి.)

15. పద్యభాగప్రశ్నలు **2X3=06**

(ఇవ్వబడిన ప్రశ్నలలో రెండింటికి జవాబులు రాయాలి. జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు క్రింద ఇవ్వబడ్డాయి. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. మూడు మార్కులవీ మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **కనీసం మూడు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.** సుమారు నూరేసి పదాల్లో జవాబులు రాయాలి.)

1. సిరిమూట గట్టుకొని పోవంజాలిరే అనడంలో బలి ఆంతర్యం.....

1. పూర్వం ఎందరో రాజులు, రాజ్యాలు,ఉన్నాయి. వాళ్ళుధనధాన్య సంపదలను, సంపాదించారు. వారు మరణించి నపుడు, పరలోకానికి వెడుతూ సంపాదించిన డబ్బు మూటలను వెంట తీసుకుని వెళ్ళలేదు.

2. సంపదలు శాశ్వతం కాదనీ, వారు సంపాదించుకున్న కీర్తి ప్రతిష్టలే శాశ్వతంగా నిలుస్తాయనీ, బలి చక్రవర్తి మాటల్లోని ఆంతర్యం.

2. నగర జీవితం ఎందుకు సంక్లిష్టంగా మారింది....

1. విద్యావైద్య ఉద్యోగ అవకాశాలు నగరాల్లో ఎక్కువ అందు బాటులో ఉన్నాయి కనుక ప్రజలందరూ నగరాలకు ఎగబడుతున్నారు.

2. నగరాల్లో జనాభా పెరగడం వల్ల ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు లేక వస్తువుల ధరలు పెరిగి పోయాయి.

3. నగరాలకు వచ్చేవారు మురికి వాడల్లో నివసిస్తూ పల్లపు ప్రాంతాల్లో ఇళ్ళు కట్టడంవల్ల వర్షాలు పడి మునిగి పోతున్నాయి. తాగడానికి, వాడడానికి నీళ్ళు దొరకడం లేదు.

4. పరిశ్రమలు పెరిగి కాలుష్యం పెరిగి పోయింది. ఇళ్ళ స్థలాలు లేక అద్దెలు పెరిగిపోయాయి.చదువులు కాన్వెంట్ ఫీజులు పెరిగాయి. తగినంత ఆదాయం లేక నేడు నగర జీవనం సంక్లిష్టంగా మారింది.

3. మంచి పంటలు పండడానికి రైతు చేసే శ్రమ.....

1. రైతులు వేసవిలో పొలాలు దున్ని, నీరు రాగానే సేంద్రియ ఎరువులు వేసి దుక్కి దున్నాలి.

2. పొలంలో ఎత్తు పల్లాలు లేకుండా సమంగా నీరు పారేలా ఏర్పాటు చేసుకోవాలి. వరి నాట్లకు ముందు 3వ వంతు మాత్రమే రసాయినిక ఎరువులు చల్లాలి.

3. నారు ఊడ్చి, మురుగు నీటిని తీసివేసి, రెండవ సారి ఎరువులు వేయాలి.

4. చేను కంకులు రాగానే నీరు పెట్టి, ఎరువలు వేసి, ఎలుకలకు బుట్టలు పెట్టి, కోతకోసి కుప్పలు వేయాలి. నూర్చి అమ్మకం చేయాలి.

4. శతక పద్యాల లోని నీతులు నిత్య జీవితంలో ఎలా ఉపయోగ పడతాయి.....

1. రాక్షస లక్షణాలను విడిచి పెట్టి మంచిగా నడుచుకోవచ్చు. రాక్షస లక్షణాలు కలవారికి దూరంగా ఉండవచ్చు. మిత్రుడి లక్షణాలను పద్యాల ద్వారా తెలుసుకుని మంచి మిత్రులను సంపాదించుకుని, జీవితంలో సుఖపడవచ్చు.

2. దేశభక్తిని పెంచుకుని, త్యాగ బుద్ధితో ప్రజల దైన్యస్థితిని తొలగించ వచ్చు.దేవ మాన్యాలు దొంగిలించ కుండా, మంచివారిని మోసం చేయకుండా ఉండవచ్చు.

3. దేవునిపూజకు,సత్యం, దయ, ఏకాగ్రత ముఖ్యమని గ్రహించవచ్చు. రాజాశ్రయాన్ని, నాయకుల వెంట తిరగటాన్ని మాని,స్వేఛ్ఛగా బతుక వచ్చు.

4. పండితులకు డబ్బు కంటే సత్యభాషణను, మంచితనము,గురుభక్తి ముఖ్యము. అట్లే శ్రీరామునికి సాటిగల దైవం లేడు.

15. ఉపవాచక ప్రశ్నలు **2X5=10**

క్షుణ్ణ అధ్యయనం ద్వారా విద్యార్థులు రామాయణం నుండి నేర్చుకున్న విషయాలను కూలంకషంగా రాయాలి. అడగబడిన ప్రశ్న అనువర్తిత అంశమా, జ్ఞానాత్మకమైన అంశమా, అవగాహనకు చెందినదా, నైపుణ్యములు ఏమి నేర్చుకోగలము అన్న అంశమా, నిజ జీవితంలో ఈ అంశాలను ఎంత వరకు వినియోగించ గలమో గ్రహించి ఆయా అంశాలను ప్రశ్నలకు అనుగుణంగా సమర్థవంతంగా జవాబులు రాయాలి.

ఇవి అనువర్తిత అంశాలకు చెందినది కావున తదనుగుణమైన జవాబులు ఆశించడమైనది.

1. దశరథుని పుత్ర జననం...

1. కోసల దేశాన్ని అయోధ్య రాజధానిగా దశరథుడు పాలిస్తున్నాడు. దశరథునికి సంతానం లేదు. సంతానం కోసం అశ్వమేధ యాగం చేద్దామని ఋష్యశృంగుడిని పిలిపించారు.

2. ఋష్యశృంగుడు మూడు రోజులు అశ్వమేధ యాగం చేయించాడు. పుత్రుల కోసం యజ్ఞం చేయించమని దశరథుడు అడిగాడు.

3. దేవతలు రావణాసురుని బాధలు తప్పించమని విష్ణువును కోరడంతో,దశరథ మహారాజు ముగ్గురు భార్యలకు నాలుగు రూపాలలో పుడతానని విష్ణువు వారికి అభయం ఇచ్చాడు.

4. దశరథుని పుత్ర కామేష్టి యజ్ఞగుండం నుండి దివ్య పురుషుడు దివ్య పాయసాన్ని తెచ్చి, దశరథునికి ఇచ్చాడు. దశరథుడు దానిని భార్యలకు పంచగా కౌసల్యకు రాముడు, సుమిత్రకు లక్ష్మణశత్రుఘ్నులు,కైకేయికి భరతుడు జన్మించారు.

2. భరతుని పాదుకా పట్టాభిషేకం...

1. రాముని ఎడబాటు సహించలేక దశరథుడు మరణించాడు. తైల ద్రోణిలో దాచిన శరీరానికి భరతుడు 8వ రోజున అంత్యక్రియలు చేసాడు. రాజ్యాధికారం అందుకోమన్న మంత్రులతో భరతుడు తాను వెళ్ళి రాముడిని తిరిగి తీసుకువస్తానని వెళ్ళాడు.

2. గుహుని ఆతిథ్యం స్వీకరించి, అతనితో కలసి భరద్వాజుని కలిసి విందు గ్రహించి,చిత్ర కూటం చేరాడు. భరతుడు సేనలతో వస్తూండడం చూచి లక్ష్మణుడు రామునితో భరతుడు యుద్ధానికి వస్తున్నాడని చెప్పాడు.

3. భరత శత్రుఘ్నులు రాముని కాళ్ళపై పడ్డారు.తండ్రికై రాముడు కన్నీళ్ళు పెట్టాడు. భరతునికి రాజనీతిని బోధించాడు రాముడు.భరతుడు రాముణ్ణి అయోధ్యకు రమ్మని కోరగా, రాను అని, తండ్రి మాటే తనకు శిరోధార్యమని చెప్పాడు రాముడు.

4. చివరకు భరతుని కోరికపై శ్రీరాముడు తన పాదుకలను భరతునకిచ్చాడు. పాదుకలపైనే రాజ్యభారముంచి పాలన చేస్తాననీ, తాను నార చీరలు ధరించి, నగరం వెలుపల ఉంటాననీ, 14 సంవత్సరాలు పూర్తికాగానే రామదర్శనం కాకపోతే అగ్ని ప్రవేశం చేస్తాననీ భరతుడు రామునితో చెప్పాడు.

3. వాలి సుగ్రీవుల విరోధం.....

1. వాలి సుగ్రీవులు అన్నదమ్ములు.అందులో వాలి బలశాలి. మాయావిని చంపడానికి అతని వెంట పడి ఒక గుహలో దూరాడు వాలి. అన్న ఎంతకూ రాక పోయేసరికి గుహ ద్వారానికి బండరాయి అడ్డుపెట్టి సుగ్రీవుడు కిష్కింధకు వచ్చి రాజ్య పట్టాభిషేకం చేసుకున్నాడు.

2. వాలి వచ్చి సుగ్రీవుని తూలనాడి వెళ్ళగొట్టి, అతని భార్య రుమను అపహరించాడు. సుగ్రీవుడు ఋష్యమూక పర్వతంపై పండేవాడు. మతంగ మహర్షి శాపంవల్ల వాలి అక్కడకు పోలేడు.

3. హనుమంతుడు రామసుగ్రీవులకు మైత్రిని కూర్చాడు. రాముడు వాలిని చంపి సుగ్రీవుని కిష్కింధకు రాజును చేస్తానన్నాడు.

4. రామ సహాయంతో సుగరీవుడు వాలి మీదకు యుద్ధానికి వెళ్ళాడు. ఇద్దరిదీ ఒకే పోలిక. రాముడు నాగ కేసరిపు లత సుగ్రీవుని మెడలో వేయించి, వాలిని బాణంతో కొట్టి చంపాడు. వాలి మరణిస్తూ, తన మెడలోని సువర్ణమాలను సుగ్రీవునికి ఇచ్చి, తారా అంగదులను అతనికి అప్పజెప్పాడు.

4. హనుమంతుడు సీతాన్వేషణకు బయలు దేరిన విధము....

1. సుగ్రీవుడు సీతాన్వేషణకై వానర వీరులను అన్ని దిక్కులకూ పంపాడు.అంగదుని నాయకత్వాన హనుమంతుడు,జాంబవంతుడు, నలుడు, మొదలైన వీరులను దక్షిణ దిక్కుకు పంపాడు.

2. సుగ్రీవుడిచ్చిన నెల గడువు పూర్తి అయింది. ఋక్షబిలము అనే గుహలో స్వయంప్రభ అనే యోగిని సాయంతో ఆకలి దప్పులు తీర్చుకుని, సముద్ర తీరం చేరారు.

3. జటాయువు అనే మాట విని అతని తమ్ముడు సంపాతి, తన దివ్యదృష్టితో లంకను గురించి వానరులకు చెప్పాడు. సముద్రాన్ని దాటడం హనుమంతుని వల్లనే అవుతుందని అందరూ చెప్పడంతో, జాంబవంతుడు హనుమ శక్తులను గుర్తు చేసి పొగడడంతో హనుమ బలాన్ని పుంజు కున్నాడు.

4. మేరు పర్వతాన్ని కూడా అనేక మార్లు చుట్టిరాగల హనుమను చూచి జాంబవంతుడు, నీవు ఋషులు, గురువుల అనుగ్రహంతో సముద్రాన్ని దాటు. నీకోసం వానరులు ఎదురు చూస్తూ ఉంటారని చెప్పాడు. హనుమ తాను ఎగరడానికి మహేంద్రగిరి తగినదని నిశ్చయించాడు.

()()()

## ( సాధారణ సూచలు, నియమాలు.)

అక్షర దోషాలకు, వాక్య దోషాలకు, భావ దోషాలకు 1 మార్కు తీయబడును. అవి లేకుండా రాసిన వాళ్ళకు పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.

ప్రతిపదార్థములు అన్నీ సరైన జవాబులైతేనే పూర్తి మార్కులు ఇవ్వాలి.

ఏకవాక్య జవాబులు, లక్ష్యాత్మక జవాబులు , బహుళైచ్ఛిక జవాబుల విషయంలో ఈ దోషాలు పరిగణించ వలసిన పని లేదు.

ప్రశ్న పత్రము నందు ఉన్న ముద్రణా దోషాలు ప్రశ్న యొక్క అసలు అర్థాన్ని తప్పించుట లేదు కనుక జవాబులకే మార్కులు ఇవ్వాలి.